# ముళ్ళకంచె

అలపర్తి రామకృష్ణ

ఇంటిముందు గులాబీ మొక్కొకటి వుంది.

ఒకటి, రెండు పూలు కూడా పూసేయి.

ఆ మొక్క చుట్టూ ముళ్ళకంచె.

గాలికి ఆ మొక్క అటూ, ఇటూ వూగుతున్నప్పుడల్లా నా మనస్సు చివుక్కుమనేది. అందమైన ఎర్ర గులాబీలు ముళ్ళ కంచెలో చిక్కుకుపోతుండేవి.

ప్రమీల మొదటిసారి అప్పుడే కన్పించింది. పదహారేళ్ళు వుంటాయి. అప్పుడే విచ్చిన ఎర్రగులాబీలా మిసమిసలాడుతూ వుంటుంది.



"ఆ అమ్మాయి ఎవరు? సుబ్బయ్యగారి మనుమరాలా?" ఇందిరను అడిగాను.

"సుబ్బయ్యగారి పనిపిల్ల. పనిపిల్లంటే నమ్మడంలేదు కదూ మీరు సొంత కూతురులా చూస్తారండీ వాళ్ళు. వాళ్ళే మంచి బట్టలు కొంటారు. వాళ్ళతోపాటే డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని తింటుంది. వాళ్ళతో సినిమాలకు వెళ్తుంది. వాళ్ళ పనిమనిషంటే ఎవ్వరూ నమ్మరు"- అంది ఇందిర రాళ్ళలో బియ్యం ఏరుతూ. (బియ్యంలో రాళ్ళు వుండవు).

ఎఱ్ఱగా, బొద్దుగా మంచి దుస్తుల్లో కన్పించే ప్రమీలను పనిపిల్లంటే చాలా రోజులు నేను నమ్మలేదు.

సుబ్బయ్యగారి మేడ వెనుక రేకుల

**స్వీయ నిర్ణయం ప్రకారం బతకడానికి వీల్లేనప్పుడు కనీస రక్షణలో వుండటమే నయమేమో!**

షెడ్డులో మా కాపురం. ఆ షెడ్డును స్టోర్ రూముగా వుపయోగించే వాళ్ళట అంతకు మునుపు. ఆ మేడలో-సుబ్బయ్యగారి మేడలో ఆయన కొడుకు, కోడలూతప్పితే మరో సంసారం లేదు.

సుబ్బయ్యగారికి డెబ్భయి సంవత్సరాలు దాటి వుంటుందేమో వయస్సు. మనిషి మాత్రం యాభైయేళ్ళ వాడిలా కన్పిస్తాడు. కాంట్రాక్టులు చేసి ఆస్తి బాగానే సంపాదించాడు. కొడుకు, కోడలు ఇద్దరూ ఉద్యోగస్తులే. ఉదయం వెళ్ళితే సాయంత్రానికిగాని ఇంటికి చేరరు వాళ్ళిద్దరూ. లంకంత కొంపలో సుబ్బయ్యగారు ప్రమీల మాత్రమే వుంటారు.

ప్రమీల అప్పుడప్పుడూ మా యింటికి వచ్చి మా బుజ్జిగాడిని ఆడిస్తూ వుంటుంది.

ఇందిర ద్వారా ఆ అమ్మాయి వివరాలు మరికొన్ని తెలిశాయి.

ఆ అమ్మాయిది తిరువూరు చాలా పేద కుటుంబం. నలుగురాడపిల్లల్లో పెద్దదట. సంవత్సరానికి ఏడొందలు యిచ్చేటట్లు వొప్పుకున్నారట. ఐదు సంవత్సరాల నుంచి ఆ ఇంట్లోనే పనిచేస్తున్నదట. ఇంటి పనంతా ఆ అమ్మాయే చేసుంది.

ప్రమీలను చూసినప్పుడల్లా ఆ అమ్మాయి సోగ కళ్ళల్లో ఏదో దిగులు కొట్టొచ్చినట్లు కన్పించేది.

పిచ్చి పిల్ల........

ఇంటి మీద గాలి మళ్ళిందేమో నను కున్నాను "అన్నయ్యా.... అన్నయ్యా' అంటూ నాతో కూడా చనువుగా మాట్లాడం మొదలు పెట్టినప్పుడు వోరోజు అడిగేను.

"ప్రమీలా ... అప్పుడప్పుడూ చాలా దిగులుపడ్డట్లు కన్పిస్తావెమిటి?"

"నాకిక్కడ ఏం బాగాలేదండీ.... ఇంటికి వెళ్ళిపోదామనుకుంటున్నాను"— అంది చెమర్చిన కళ్ళతో.

ప్రమీలఏదో దాస్తున్నట్లు అన్పించింది.

* *

ఉద్యోగస్తుల మొహాలకు "కాపిటలిస్టు"ల కళ తెచ్చే ఫస్ట్ తారీఖు వొచ్చింది.

ఇంటి అద్దె యిద్దామని సుబ్బయ్యగారి మేడవైపు నడిచాను. ఆయనే ప్రతినెలా అద్దె తీసుకుంటాడు. కొడుకు, కోడలు ఇంటి గొడవలేవీ పట్టించుకోరు. మేడ కింది భాగంలో భోజనం చెయ్యడం మినహాయించి ఎప్పుడూ పైభాగంలోనే వుంటారు ఇంటిదగ్గర వున్న సమయాల్లో.

కాలింగ్ బెల్ నొక్కాను.

కరెంటు లేదేమో బజర్ విన్పించనట్లున్నది. ఎవ్వరూ పలుకలేదు.

ముసలాయన గదివైపు నడిచేను.

డోర్ కర్టెన్ పై అజంతా చిత్రసుందరి బొమ్మ ఆహ్లాదకరంగా కన్పించింది.

కర్టెన్ తొలగించగానే—

అసహ్యంగా—

అస్తవ్యస్తంగా వున్న పంచెతో సుబ్బయ్యగారు, నగ్నంగా వున్న ప్రమీల కన్పించేరు.

ఆ పిల్ల నడుము చుట్టూ ముడతలుబడ్డ సుబ్బయ్య నల్లటి చేతులు - తుమ్మ మొద్దు లాంటి సుబ్బయ్య శరీరం కింద ఆ అమ్మాయి పెనుగులాడుతూంది.

డెబ్బైఏళ్ళ ముసలాడికి ఇదేం బుద్ధి. నికృష్టపు వెధవ....

నన్ను గమనించేడాయన. పంచె సరుకుంటూ మంచంమీగనుంచి లేచాడు. ఉల్లాకం పట్టునుంచి తప్పించుకున్న లేడి పిల్లలా ఏడుస్తూ లోపలకి పరుగెత్తింది.

"రండి సార్! ఏమిటి విశేషాలు.... మీకు ప్రమోషన్ వొస్తుందన్నారు ఆమధ్య ఏమయింది.... మాకు స్వీట్ తిన్పించరన్నమాట"

ఓరి వీడి దుంపతెగ.... అసలు ఏం జరగనట్లు మాట్లాడుతున్నాడే!

స్వీట్ కాదు.... ఎర్రగా కాలిన బొగ్గులు వాడి ముఖంమీద పొయ్యాలనిపించింది.

అద్దె డబ్బు యిచ్చేసి ముళ్ళ కంపమీద నిలబడ్డట్లనిపించి వెంటనే తిరిగి వచ్చేశాను.

ఇందిరకు చెప్పలేదు జరిగిన విషయం.

* * *

వారం రోజులు ప్రమీల కన్పించలేదు. ఇందిరను అడిగితే వొంట్లో బాగుండలేదని చెప్పిందట.

సాయంత్రం ఆరవుతుంది.

ఇంటిముందు పడకకుర్చీ వేసుకుని

## ఔను నిజం!

లండన్లో ఒక ఆస్పత్రి అంచనాల ప్రకారం బట్టతల నివారణకు చిట్కాలను అడిగేవారి సగటు వయస్సు 25.3 సంవత్సరాలు.

పేపరు చదువుతూ కూర్చున్నాను. బుజ్జిగాడు నాకాళ్ళ దగ్గిర కూర్చుని రబ్బరు బొమ్మతో కుస్తీ పడుతున్నాడు. ఇందిర వంటింట్లో పని చేసుకుంటున్నది

వెక్కిళ్ళు విన్పించడంతో పేపర్లోనుంచి తల బయటకు పెట్టాను.

ప్రమీల నిలబడి వుంది ఎర్రబడ్డ కళ్ళతో.

"అన్నయ్యా! నన్ను మా యింటికి పంపించవా! నేనిక్కడ బతకలేను.... ఆ ముసలాయన నన్ను చంపేస్తున్నాడు..... ఈ బాధలు నేను పడలేక చిన్నబాబుగారితో చెబితే ఆయన నన్ను కొటబోయేడు. ముసలాయన చెప్పినట్లు వినాలట.... ఇక్కడ నేనుండలేే నన్నయ్యా! నాకో పాతిక రూపాయలు అప్పు యివ్వండి.... యింటికి వెళ్ళాక అమ్మకి చెప్పి మీకు పంపుతాను."

ఆ అమ్మాయిని వాళ్ళింటికి పంపడమే మంచిదనిపించింది.

ఆ సమయంలో సుబ్బయ్యగారు ఇంటి దగ్గర లేకపోవడం మంచిదయింది.

డబ్బు తీసుకునివెళ్ళిపోయింది ప్రమీల.

సికింద్రాబాద్ నుంచి తిరిగొచ్చి ఇంట్లో ప్రమీల లేకపోయేసరికి కలవరపడ్డాడు సుబ్బయ్య.

నన్నడిగితే తెలియదన్నాను.

* * *


రెండు నెలలు గడిచేయి.

ప్రమీల మళ్ళీ తిరిగొచ్చేసింది.

మళ్ళీ తిరిగొచ్చేసినందుకు ప్రమీల మీద కోపం వొచ్చింది. రెండుసార్లు ఎదురుపడినా పల్కరించలేదు.

ఇందిర యింట్లో లేనప్పుడు చెప్పింది. అసలు విషయం.

"అన్నయ్యా! మళ్ళీతిరిగొస్తానని కల్లో కూడా అనుకోలేదు. కాని రాక తప్పింది కాదు. నాకు అక్కడ వో రాక్షసుడు దాపరించాడు. మా మేనమామ. పచ్చి తాగుబోతు. నన్ను అనుభవించాలని ఎన్నోసార్లు ప్రయత్నించాడు. వాడికి చిక్కలేదు నేను. నన్ను చెడగొట్టి వూళ్ళో వాళ్ళకి తార్చాలని వాడి ప్రయత్నం. కష్టంగా తోచినా ఇక్కడే నయ

మీ దగ్గర డిఫెన్సో ఉంటె మీకు భద్రత రక్షణ. అత్యవసర పరిస్థితిలో, డిఫెన్సో దెబ్బ మీ శత్రువుకి హాని కలిగించి, భయపెడుతుంది. మహిళలు, గొలుసులు మొదలయినవి ఎవరూ లాక్కుపోకుండాను మానభంగాలకు వ్యతిరేకంగాను తమను కాపాడుకునేందుకు ప్రత్యేకంగా తయారైన పటిష్టమైన సాధనం. భద్రంగా జేబులో లేదా పర్సులో ఉంచుకొనవచ్చును.

ఇది నిజం కాదని ఎవరైనా రుజువు చేస్తే రు. 500/- నగదు బహుమతి.

మీ శత్రువు బారి నుండి రక్షించుకోండి

మిమ్మల్ని వెంటాడే శత్రువునుంచి రక్షణ

ఆత్మ రక్షణకు ఆధునిక ఆయుధం

డిఫెన్సో

లైసెన్సు అవసరం లేదు

వెల: రు. 45.50

పోస్టేజితో సహా




FIJI ELECTRONICS
Post Box No. 9441.
Delhi-110051

మనిపించింది. నన్ను అనుభవించి చెడగొట్టే వయస్సులేదు సుబ్బయ్యగారికి. ఆయన్నిమంచిచేసుకుని నా చెల్లెళ్ళకుకూడా మంచిదారి చూపించవచ్చనుకున్నాను.... అందుకే తిరిగొచ్చేశాను అన్నయ్యా!"


నా దగ్గర తీసుకున్న పాతికరూపాయలు తిరిగిచ్చేసింది.

ఎదురుగా గులాబీమొక్క, ముళ్ళకంచె కన్పించేయి.

బాగా గాలి వీచినప్పుడల్లా గులాబీ మొక్క వూగిసలాడి ముళ్ళకంపలో చిక్కుకుని విలవిలాడిపోతున్నది.

ఆ ముళ్ళకంచె తీసివేస్తే?

ఆ గులాబిమొక్క పశువుల పాలవుతుంది.




ఈ శీతాకాలంలో, మిమ్మల్ని ఆశ్చర్యంతో నింపే తీరులో—పాండ్స కోల్డ్ క్రీమ్. నాజూకైన చేతులకి లావణ్యంగా, కొత్తదనంతో, పూరెక్కలా తేలికగావుండే జాడీ, వాడటానికెంతో విలుగా, మరియిక పగలరు కూడా.

ఈ శీతాకాలం అందమైన ముఖానికి యిక శుభశకునం—పాండ్స—అది మీదే. పాండ్స కోల్డ్ క్రీమ్‌తో అది మీ వశం. శీతాకాలంలో మీ చర్మసంరక్షణకోసం, అధిక పోషణనిచ్చే సౌందర్యపు నూనెలుగల క్రీమ్ యిదొక్కటే.



శీతాకాలంలో తడి ఆరిపోయిన చర్మానికి చిరునవ్వుతో వీడ్కోలు-

# పాండ్స్ కోల్డ్‌క్రీమ్

లింటాస్-PIL. CC.5-203 TL